మరమ్మతులు చేయాలి

రెబ్బెన, ఫిబ్రవరి 17: గోలేటి గ్రామ పంచాయతీలోని గోలేటి రిజర్వాయర్, మానేపల్లికుంట తూమ్‌లకు గేట్లు ఏర్పాటు చేసి కాలువలకు మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ పేర్కొన్నారు. మానేపల్లి కుంట చెరువును శనివారం బీజేపీ నాయకులు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనుల్లో అవినీతి జరిగిం దన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు కృష్ణకుమారి, జిల్లా ఉపాధ్యక్షుడు గులబం చక్రపాణి, సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవినాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఓదెలు, నవీన్‌గౌడ్, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, తిరుపతి, తదితరులున్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, ఫిబ్రవరి17: కాగజ్‌నగర్ తిలక్ నగర్ చెందిన సాటేపూర్ అనిల్‌కు సంబంధించిన మొబైల్ గన్నరంలోని ఓ ఫంక్షన్‌లో పోగా, అలాగే అందువెల్లికి చెందిన మిట్ట దేవేందర్‌కు సంబంధించిన మొబైల్ పోవడంతో వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు శనివారం సెల్‌ఫోన్లు అప్పగించారు.

సన్మానం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి17: జిల్లా అదనపు ఎస్పీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అచ్చేశ్వర్‌రావును శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఆయన ఈ ప్రాంతంలో ఎస్సైగా, సీఐ, డీఎస్పీగా విధులు నిర్వహించి అదనపు ఎస్పీగా పని చేయడం పట్ల ప్రజలకు మరింత చేరువ అయ్యారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ పేర్కొన్నారు. ఆనార్థం తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం, బాలేశ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వైరాగడే మారు తీ పటేల్ , బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు మెంగ్రే బాపూరావ్, రాపర్తి నర్సింహ, శంకర్ పాల్గొన్నారు.

సిర్పూర్(యు): కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగాపూర్‌లో..

రెబ్బెనలో..

తెలంగాణ దిక్సూచి కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం
- కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి17: తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అహ్మద్, మాజీ ఎంపీపీ బాలేశ్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకన్న, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

• జైనూర్‌లో..

జైనూర్,ఫిబ్రవరి17: మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావు, సీనియర్ నాయకులు మెస్రం అంబా జీ, మాజీ సర్పం చ్ మెస్రం పార్వతీలక్ష్మన్, కుమ్రం శ్యాంరావు, సిడం లక్ష్మన్ , నాయకులు అబ్బు, రహీం, సదుల్లా పెండోర్ మోహన్, మొబీన్, సలీం, వైద్యసిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

• సిర్పూర్(యు)లో..

సిర్పూర్(యు) ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కేంద్రె శివాజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్ , వైస్‌ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావ్, మాజీ సర్పంచ్ పెందొర్ నాగోరావ్ నాయకులు అర్క నాగోరావ్, ఆత్రం రాజేశ్వర్, సలం రాజేశ్వర్, ఆత్రం దౌలత్‌రావ్, ఆత్రం కాశీరాం, హన్మంత్‌రావ్ లు ఉన్నారు.

• లింగాపూర్‌లో..

లింగాపూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహచారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ఒక్కరికి ఒక్కరు స్వీట్లు పంచి కేసీఆర్‌కు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోఎంపీపీ ఆడే సవిత, వైస్ ఎంపీపీ ఆడే అత్మారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్, మాజీ సర్పంచ్‌లు సెడ్మకి దస్రు,కనక జ్యోతిరాం,మంగిబాయి, పద్మ, నాయకులు రాహూల్, కిషన్, బాపురావ్ పాల్గొన్నారు.

• కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, ఫిబ్రవరి17: కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లగౌడ్ తోటలో ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కౌన్సిలర్లు రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

• కోయవాగులో సేవ కార్యక్రమాలు

కోయవాగు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల పక్షవాతం బారిన పడిన చునర్కర్ రాజ్ కుమార్ కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.5వేలను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. అనంతరం కోయవాగు యూత్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సిద్దిక్, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహబూబ్ ఖాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవిందుల రాజన్న, కలీం బేగ్, ఎల్కపెల్లి రామ్, గాదం హరీశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

• రెబ్బెనలో..

రెబ్బెన, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్ కుమార్, కోఆప్షన్‌మెంబర్ జౌరొద్దీన్, బీఆర్ఎస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, టౌన్ అధ్యక్షుడు రాపర్తి అశోక్, మాజీ సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ నాయకులు జుమ్మిడి ఆనందరావు, పల్లె రాజేశ్వర్‌రావు, బొమ్మినేని శ్రీధర్, మడ్డి శ్రీనివాసగౌడ్, వినోద్‌జైస్వాల్, ఇంగు మల్లేశ్, దుర్గం రాజేశ్, గోగర్ల రాజేశ్, ఉబెదుల్లా, అప్పు ఉన్నారు.

• టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో..

గోలేటిటౌన్‌షిప్‌లోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీబీజీకేఎస్ నాయకులు మారిన వెంకటేశ్వర్లు, మాంతు సమ్మయ్య, ఓరం కిరణ్, దేవేందర్, దుంపల బాపు, మారిన చందర్, మోరే సత్యానారాయణ, గోపాలకృష్ణ, కృష్ణ ఉన్నారు.

• తిర్యాణిలో..

తిర్యాణి, ఫిబ్రవరి17 : మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ ఆధర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్,వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బ్రహ్మం, మడావి గుణవంతరావు,తాళ్ల కొమురయ్య గౌడ్, బొమ్మగోని శంకర్ గౌడ్,రంగు అరుణ్ కుమార్ గౌడ్,ఆకుల సత్తయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు

తిర్యాణి : స్వీట్లు పంచుకుంటున్న నాయకులు

రెబ్బెన: గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయంలో ..

స్వశక్తితో అన్ని రంగాల్లో రాణించాలి

తిర్యాణి, ఫిబ్రవరి 17: మహిళలు జీవితంలో ఇతరులపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదిగేందుకు అన్ని రకాలుగా ప్రత్యేక కృషి చేస్తున్నట్లు కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్ కుమార్, అదనపు ఎస్పీ అచ్చేశ్వరరావు అన్నారు. 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలంలోని గడలపల్లి, మాణిక్యాపూర్ గ్రామాల్లో వసుధ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహకారంతో, తిర్యాణి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతుల (టైలరింగ్)కేంద్రాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడవిబిడ్డల ఆర్థికాభివృద్ధికి తమవంతుగా అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నాయని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. పంగిడి మాధర, తిర్యాణి, మంగీ, సుంగాపూర్ తదితర గ్రామాల్లోని మహిళలకు విడుతల వారీగా ఇప్పటి వరకు 200 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. మారుమూల గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న 31 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, వసుధ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ ఉమ, రెబ్బన సీఐ చిట్టిబాబు, తిర్యాణి ఎస్ఐ రమేశ్, జిల్లా సర్మేడీ కుర్సెంగ మోతీరాం, మాజీ సర్పంచ్‌లు, మహిళలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 17: సెక్టార్ అధికారులు ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు అన్నారు. ఈవీఎంలపై వారికి శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణ, తదితరాలపై పూర్తి అవగాహన అవసరమన్నారు. తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతి భద్రతలకు ఇబ్బంది లేకుండా తహసీల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సూచన లు చేశారు. మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

కెరమెరి, ఫిబ్రవరి 17: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచి పనులు నాణ్యతగా చేపట్టాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని కొటారి, రింగన్ ఘాట్ గ్రామాలో చేపడుతున్న ఉపాధి పనులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో మొక్కలు వాడిపోకుండా షెడ్డు నిర్మించాలని, ప్రతిరోజూ రెండుసార్లు నీళ్లు పోయాలని సూచించారు. ఈజీఎస్ ద్వారా నిర్మించే కొత్త రహదారులు, కుంటలు కొలతల ప్రకారం పనులు చేపట్టేలా చూడాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనాల్లో చెట్లు ఎండిపోకుండా కాపాడాలన్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 17: రైతులకు సకాలంలో రుణాలందించాలని బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ బ్యాంకర్లను ఆదేశించారు. రుణ ప్రణాళిక లక్ష్యాలపై బ్యాంకర్లు, మెప్మా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు సకాలంలో రుణాలు అందజేయాలన్నారు. దీనివల్ల రైతు బీమా పొందే అవకాశం రైతులకు దక్కుతుందని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా పీవీటీజీలకు 100 శాతం బ్యాంకు ఖాతాలు తెరవాలని విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 2653 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించగా, రూ. 1812 కోట్లు మాత్రమే ఇప్పటివరకు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కోవ హనుమంతరావు, ఆర్బీఐ ఎల్డీవో అనిల్ కుమార్, నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రావు, డీఆర్డీవో సురేందర్, డీటీడీవో రమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డైరీ, పిలుపు పత్రిక ఆవిష్కరణ

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, ఫిబ్రవరి17: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సంఘం సభ్యులు, హైకోర్టు విశ్రాంత జస్టిస్, మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ చంద్రయ్య ఆధ్వర్యంలో సంఘం డైరీ, పిలుపు పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ, వయోధికులను సమాజం గౌరవించుకుంటుందని, వారి రక్షణ-పోషణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, సీనియర్ సిటిజన్స్ ఎలాంటి పరిస్థితిలోనూ భయపడవద్దని, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, రాంబాబు, అరవింద్‌బాబు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గంగాపూర్ జాతరను విజయవంతం చేయండి

రెబ్బెన, ఫిబ్రవరి 17: మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి జాతర విజయవంతం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు చేయాలని డీపీవో ఉమర్ స్పష్టం చేశారు. గంగాపూర్ ఆలయం వద్ద కొనసాగుతున్న పనులు శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతరలో పారిశుధ్యం లోపించకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరమ్మ, ఎంపీవో రాజేశ్వర్‌గౌడ్, ఈవో బాపురెడ్డి, కార్యదర్శి మురళీధర్, మాజీ సర్పంచ్ గంటుమేర, నాయకులు జుమ్మిడి ఆనందరావు, తులసీరాం పలువురు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

లింగాపూర్,ఫిబ్రవరి 17: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని పరిసర గ్రామాల్లోని అడవుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో మండల కేంద్రంలో మాటు వేసి పట్టుకుమన్నారు. ఇసుక తరలిస్తున్న వారి వద్ద ఇసుక తరలింపునకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పట్టుకున్న ఈ ట్రాక్టర్లను తహసీల్దార్‌కు బైండోవర్ చేసినట్లు చెప్పారు. దీంతో ఒక్కోక్క ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున రూ. జరిమానా విధించి ట్రాక్టర్లను వదిలివేసినట్లు తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్ వర్మ తెలిపారు.

చిట్టీల పేరుతో కుచ్చు టోపి

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, ఫిబ్రవరి17: జిల్లాలో మరో చిట్టీల మోసం వెలుగు చూసింది. కాగజ్‌నగర్ పట్టణంలోని బాలజీనగర్‌లో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్న ఒక మహిళ దాదాపుగా 1 కోటి రూపాయులతో పరారైంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. సదురు మహిళ 8 ఏండ్లుగా చిట్టీల వ్యాపారం చేస్తుందని, జీరో చిట్టీల పేరుతో పెద్ద మొత్తంలో నిర్వాహకురాలు వసూలు చేసిందన్నారు. అయితే 15 రోజులుగా ఇంటికి తాళం వేసి ఉండడంతో, అనుమానం వచ్చి ఆరాతీయగా ఆ దంపతులు బాధితుల వద్ద డబ్బులు తీసుకొని పరారైనట్టు తెలిసింది. 26 మందిపై సదురు చిట్టీల వ్యాపారి ఐపీ పెట్టినట్టు, ఒక వ్యక్తికి చెక్కు అందజేయగా అది బౌన్స్ అవ్వడంతో ఆ మహిళ తమను మోసం చేసి ఉడాయించినట్టు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

పోటీల్లో బెజ్జూర్ విద్యార్థులకు ప్రథమ స్థానం

బెజ్జూర్, ఫిబ్రవరి 17 : కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం జరిగిన కాంపిటీషన్ ఫర్ ఈసీ వోక్లబ్ స్టూడెంట్స్‌లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం అనే అంశంపై డ్రామా పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులు అనూష, అక్షిత, ప్రవళిక, మీనాక్షి, శ్రీకాంత్ యశ్వంత్‌గౌడ్, ఉమేశ్‌కు జిల్లా సైన్స్ అధికారి మధుకార్, ఎన్‌జీసీ రీజినల్ కో-ఆర్డినేటర్ విద్యాసాగర్ ప్రశంసా పత్రాలతో పాటు రూ.3 వేల నగదును అందజేశారు. విద్యార్థులకు మార్గదర్శిగా ఎస్‌కె జమీల్ వ్యవహరించగా హెచ్ఎం సునిత ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- ఎంపీడీవో రాజేందర్

దహెగాం, ఫిబ్రవరి17 : వేసవికాలం ప్రారంభమవుతున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాజేందర్ అన్నారు. శనివారం మండలంలోని కొంచవెల్లి, బహ్మన్‌నగర్, ఒడ్డుగూడ గ్రామపంచాయతీల్లో ఆయన పర్యటించారు. అదేవిధంగా హరితహారం నర్సరీల పనులను పరిశీలించారు. బహ్మన్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఒడ్డుగూడలో తాగునీటి సమస్య ఉందని దృష్టికి రావడంతో సమస్యకు కారణాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోగా విద్యుత్ మోటార్ పనిచేయడం లేదని తెలుపడంతో రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దని కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా పారిశుధ్యంపై కూడా చర్యలు చేపట్టాలని సూచించారు. హరితహారం నర్సరీల పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

దహెగాం: కొంచవెల్లిలో నర్సరీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 17 : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి నైతం శంకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ లక్ష్మణ్‌రావు, అమరేందర్, సాయిలు, పరుశురాం,కనకయ్య, అధ్యాపకులు చంద్రయ్య, సునీల్, సంతోష్, సతీశ్ రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల సందర్శన

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 17: మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కోలాంగూడ గిరిజన గ్రామాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దిపక్ తివారీ ఆదేశాలతో శనివారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యానారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన జన్ మన్ పథకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణమూర్తి, ఏటీడబ్ల్యూవో ఖమీర్ హుస్సేన్, ఆర్ఐ ముబీన్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోలాంగూడలో చేతి పంపును పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

సత్తా చాటుతున్న స్టడీ సర్కిల్ విద్యార్థులు

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 17: జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం స్టడీ సర్కిల్ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో తమ సత్తా చాటుతున్నారు. తొలి ప్రయత్నంలోనే 6 గురు పోలీస్ కొలువులు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు. శనివారం స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ పోటీ పరీక్షలు రాసి ఈ సంవత్సరంలో కుమ్రం భీం స్టడీ సర్కిల్ ఆసిఫాబాద్, హైదరాబాద్ శాఖల నుంచి 15కు పైగా ఆదివాసీ విద్యార్థులు ఉద్యోగాలు పొందడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ అధ్యక్షుడు రాయ్ సిడాం రాము, కోశాధికారి సోయం ఇందురావు, డైరెక్టర్లు ఊశన్న, రాజేశేఖర్ పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

కెరమెరి, ఫిబ్రవరి 17: జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని కల్లెగాం, ధనోర, ఉర్దాపూర్, మోడి, కెరమెరిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్, మెట్ల వద్ద ర్యాంప్‌లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల సిబ్బందితో పాటు ఓటర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవోబ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోడం సంతోష్ కుమార్, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

సుర్దాపూర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి బీఎల్‌వోతో మాట్లాడుతున్న ఆర్డీవో లోకేశ్వర్

జోరుగా ఇసుక దందా..

- 'మామూలు'గా చూస్తున్న అధికారులు

కౌటాల, ఫిబ్రవరి 17 : మండలంలో ఇసుక దందా జోరుగా కొనసాగుతున్నది. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని వార్దా నది, ముత్తంపేట వాగు, చింతలమానెపల్లి మండలం డబ్బా వాగులోంచి పట్టపగలే యథేచ్ఛగా ఇసుక దందా సాగుతున్నది. వార్దా నదిలో ప్రతి రోజు పదికి పైగా ట్రాక్టర్‌లు ఒక రోజులో 6 నుంచి 8 ట్రిప్పులు నింపుతున్నారు. మండలంలో ముఖ్యంగా సిమెంటు ఇటుకల తయారీదారులు ఈ ఇసుకను ఎక్కువ మొత్తంలో వాడుతున్నారు. మండలంలో నాలుగు సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాలు ఉండగా వారంతా నిత్యం ఇటుకల తయారీకి వార్దా నదిలోని ఇసుకనే ప్రధానంగా వాడుతున్నారు. అంతేకాకుండా ఇండ్ల నిర్మాణాలల్లో, ఇటుక కట్టడాలల్లో కూడా వార్దా నదిలోని ఇసుకతో పాటు ముత్తంపేట, డబ్బా వాగుల ల్లోని ఇసుకను వాడడంతో ట్రాక్టర్ యజమానులు ఇదే అదునుగా యథేచ్ఛగా ఇసుక దందా నడిపిస్తున్నారు. ఒక్కో ఇటుక బట్టీల వద్ద కుప్పలు కుప్పలుగా ఇసుక ఉన్నప్పటికీ అధికారులకు మాత్రం ఇసుక రవాణా జరిగినట్లు, ఇసుక కుప్పలు కనిపించకపోవడంతో అధికారుల పనితీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బయ ట ఇండ్ల నిర్మాణాలకు ఒక్కో ట్రాక్టర్‌కు 1500 నుంచి 2000 వరకు డబ్బులు తీసుకుంటున్నారు. ఇసుక దందా అంతా ప్రధాన రోడ్డు గుండా జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదు. ఇప్పటికైనా రెవె న్యూ అధికారులు అక్రమ ఇసుక దందాపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


తాటిపల్లి శివారులోని వార్దా నదిలో ఇసుకను ట్రాక్టర్‌లలో నింపుతున్న కూలీలు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

CHANGE OF NAME

★I, MAHABOOB ALI MD, S/o. GOUSE ALI MOHAMMAD (Old name) R/o H.No. 12-53/1, Mastan Guda, Luxettipet, Mandal: Luxettipet, Dist: Mancherial, I have changed my name as MEHBOOB ALI SHERALI S/O GOUSE ALI MOHAMMAD (New Name).
NTK-311101

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677